# మరోసారి ఆశీర్వదించండి

- ఇప్పటికే ఎంతో అభివృద్ధి చేశాం
- ఇంకా చేయాల్సింది ఎంతో ఉంది..
- దుర్మార్గులను నమ్మి మోసపోవొద్దు
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

పెద్దఅంబర్‌పేట : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

పెద్దఅంబర్‌పేట, అక్టోబర్ 29: కాలనీల్లో ఎంతో అభివృద్ధి చేశామని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ తట్టిఅన్నారంలోని జీవీఆర్ కాలనీలో దాదాపు 11 కాలనీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. ఇప్పటికే కాలనీల్లో ఎంతో అభివృద్ధి చేశామని, ఇంకా చేయాల్సింది ఉన్నదని, నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. గద్దల లెక్క ఐదేండ్లకోసారి వచ్చే నాయకులను నమ్మి మోసపోవొద్దని ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి అన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు రమావత్ పరశురాంనాయక్, కోటేశ్వర్‌రావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, విజయ్‌భాస్కర్‌రెడ్డి, గోపాల్‌గౌడ్, దామోదర్, బ్రహ్మానందారెడ్డి, జంగయ్య, వివిధ కాలనీల ప్రతినిధులు రామ్మోహన్, భాస్కరాచారి, లక్ష్మణాచారి, శ్రీనివాస్‌రెడ్డి, గిరిగౌడ్, జంగయ్య, శ్రీనివాస్, శంకర్‌గుప్తా, వెంకట్‌రెడ్డి, విజయ్ మోహన్‌రెడ్డి, కర్ణాకర్‌రెడ్డి, అశోక్, మానయ్య, ఉన్నితన్, పెద్దిరాజు, చంద్రశేఖర్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

### జయప్రకాశ్‌నగర్‌లో..

ఎమ్మెల్యే కిషన్‌రెడ్డిని గెలిపించాలని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ ఒకటో వార్డు కుంట్లూరు జయప్రకాశ్‌నగర్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కళ్లెం ప్రభాకర్‌రెడ్డి, ఈదమ్మల బలరాం ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ హరిశంకర్ ముదిరాజ్, నాయకులు మాడుగుల వెంకటేశ్‌గౌడ్, పెద్దింటి శ్రీనివాస్‌రెడ్డి, జోర్క రాము, షేక్ జహంగీర్, గోదల వెంకట్‌రెడ్డి, ఎండీ రసూల్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

### అన్ని వర్గాలకు లబ్ధిచేకూరేలా..

మంచాల : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టో బడుగు బలహీన వర్గాలకు లబ్ధి చేకూర్చేలా ఉన్నదని.. అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్‌ను మరో సారి ఆశీర్వదించాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మంచాల మండలం లోయపల్లిలో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభ, ధూం ధాం కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. అంతకుముందు ధూం ధాంలో కళాకారులు ఆటా పాటలతో అలరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేశ్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, ఎంపీపీ నర్మద, ప్రధాన కార్యదర్శి బహదూర్, సహకార సంఘం చైర్మన్ పుల్లారెడ్డి, నాయకులు యాదయ్య, జానయ్య గౌడ్, ప్రవీణ్ నాయక్, కృష్ణ, సదానందం, ధనంజయ్య గౌడ్, గణేశ్, రావుల శంకర్, మలేశ్, లింగం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### కారు గుర్తుకు ఓటు వేయాలని..

మంచాల మండలం జాపాల, స్మత్‌పూర్, ఆరుట్ల, మంచాల తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నౌసు హరిప్రసాద్, పుట్ట సత్యం, చంద్రకాంత్, సతీశ్, రాంరెడ్డి, వెంకటేశ్, సుధాకర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి చేశా.. ఓట్లు అభ్యర్థిస్తున్నా..

తుర్కయాంజాల్ : ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన హక్కుతోనే ఓట్లు అభ్యర్థిస్తున్నా.. బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కోరారు. ఆదివారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడ రాజ్ రంజిత్ కాలనీ, ఇంజాపూర్ సీఆర్‌పీఎఫ్ కాలనీలో వివిధ కాలనీల్లో సంఘాల సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడా రు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కల్యాణ్ నాయక్, కౌన్సిలర్ శ్రీలత, రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ సంజీవరెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ ఆనంద్‌రెడ్డి, రాగన్నగూడ మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ప్రేమ్ కుమార్, చిన్న య్య, రాజిరెడ్డి, గోపాల్‌రెడ్డి, శంకర్, ఉపేందర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

తుర్కయాంజాల్ : ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మున్సిపాలిటీ యువజన విభాగం అధ్యక్షుడు కొత్తకుర్మ కార్తిక్

### అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని గెలిపించాలని మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు కొత్తకుర్మ కార్తిక్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు యాదిరెడ్డి, మహిళా విభాగం మున్సిపాలిటీ అధ్యక్షురాలు అశ్విని, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

### ఇంటింటికీ సంక్షేమ పథకాలపై అవగాహన

ఇబ్రహీంపట్నం మండలంలోని 14 గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఇంటింటికీ అందుతున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఆదివారం మండల పరిధిలోని రాయపోల్, దండుమైలారం, ముకునూరు, పోల్కంపల్లి, నాగన్‌పల్లి, కప్పాడు, తుర్కగూడ, పోచారం, ఉప్పరిగూడ, ఎలిమినేడు, తులేకలాన్ గ్రామాల్లో బీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ కృపేశ్, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు రాంరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు జంగయ్యముదిరాజ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### కిషన్‌రెడ్డిని గెలిపించాలి

యాచారం : ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేగా నాలుగోసారి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేశ్‌గౌడ్ అన్నారు. మండలంలోని మొండిగౌరెల్లిలో ఆదివారం బూత్ స్థాయి సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు కృష్ణయ్య, వార్డు సభ్యుడు లక్ష్మయ్య, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ విజయం ఖాయం

మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన చర్లపటేల్‌గూడ యువజన సంఘాల నాయకులు

ఇబ్రహీంపట్నంరూరల్, అక్టోబర్ 29: ఇబ్రహీంపట్నం నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో బీఆర్ఎస్ అఖండ మెజార్టీతో ఘన విజయం సాధిస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మండల పరిధిలోని చర్లపటేల్‌గూడ గ్రామానికి చెందిన 30మంది యువ కార్యకర్తలు, నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్ రెడ్డి సమక్షంలో ఆదివారం ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో గులాబీ గూటికి చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ కృపేశ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు హరిప్రసాద్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

### మృతి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలకు ఘన నివాళి

యాచారం : మండలంలోని మేడిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గోగు కుమార్(25) శనివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. అతని మరణవార్త తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి స్థానిక బీఆర్ఎస్ నేతలతో కలిసి మృతుడి స్వగ్రామంలో అతని భౌతికకాయం వద్ద పూలమాలలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం మంచాలకు చెందిన మాజీ సర్పంచ్ తేరటి యాదయ్య మృతదేహం వద్ద కూడా ఆయన నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పాచ్చ భాష, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మొరుగు రమేశ్, మహ్మద్ ఖాజు, గోపాల్ పాల్గొన్నారు.

## సిద్దెంకి కృష్ణారెడ్డిపై సస్పెన్షన్ వేటు

పెద్దఅంబర్‌పేట, అక్టోబర్ 29: పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు బీఆర్ఎస్ పార్టీ పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ అధ్యక్షుడు సిద్దెంకి కృష్ణారెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. కృష్ణారెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే మంచిరెడ్డి తెలిపారు. కొంత కాలంగా పార్టీని కృష్ణారెడ్డి నిర్లక్ష్యం చేస్తూ వచ్చాడని, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు సస్పెండ్ చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని, పార్టీలో ఉన్నవారికి సముచిత స్థానం కల్పిస్తామని పేర్కొన్నారు.

## యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక

మంచాల, అక్టోబర్ 29 : మండలంలోని లోయపల్లిలో అఖిల భారత యాదవ మహాసభ గ్రామ కమిటీని మండల అధ్యక్షుడు గజ్జి ఐలయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా జంగయ్య, ఉపాధ్యక్షుడిగా కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా శేఖర్ యాదవ్, యూత్ అధ్యక్షుడిగా కిరణ్ యాదవ్, ఉపాధ్యక్షుడిగా నవీన్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా శివ యాదవ్‌తో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో యూత్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రాజేశ్, మధు, నాయకులు శ్రీశైలం యాదవ్, ఐలయ్య యాదవ్, నర్సింహ యాదవ్, విష్ణు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తాళ్లపల్లి ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

షాబాద్, అక్టోబర్ 29 : పూర్వ విద్యార్థులంతా ఒకచోట సమావేశమయ్యారు. షాబాద్ మండలంలోని తాళ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో 1997-98 బ్యాచ్‌లో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులంతా ఆదివారం అదే పాఠశాలలో ఒక చోటకు చేరారు. 25 ఏండ్ల తర్వాత వారంతా కలుసుకొని అప్యాయంగా పలుకరించుకున్నారు. అప్పట్లో గురువుల వద్ద తిన్న బెత్తం దెబ్బలు తదితర చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అప్పట్లో వారికి పాఠాలు బోధించిన గురువులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మద్దూరి పాండు, నాగేందర్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో బీఆర్ఎస్ దూకుడు

- 319 పోలింగ్ బూత్‌ల పరిధిలో ప్రచారం ప్రారంభం..
- ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేసిన నాయకులు

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 29 : నియోజకవర్గంలో బీఆర్ఎస్‌పార్టీ ప్రచార వేగాన్ని పెంచింది. ఆదివారం సెలవు కావడంతో ఆ పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి కరపత్రాల ద్వారా బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని 24వార్డుల్లో ఆ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు ప్రచారాన్ని నిర్వహించారు. 4వ వార్డులో కౌన్సిలర్ యాచారం సుజాతారవీందర్, 5వ వార్డులో కౌన్సిలర్ మంద సుధాకర్, 3వ వార్డులో బర్తాకి జగన్, కౌన్సిలర్ నీలం శ్వేతాబాలుతో పాటు పలు కాలనీల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తాళ్ల మహేశ్‌గౌడ్, కేవీ రమేశ్‌రాజుతో పాటు పలువురు సీనియర్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆకుల యాదగిరి ఆధ్వర్యంలో మున్సిపాలిటీలోని పలు కాలనీల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, మండలపార్టీ, మున్సిపల్‌పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వైస్‌చైర్మన్ ఆకుల యాదగిరి తదితరులు